భయపెడుతున్న బౌన్సర్లు!

- పబ్‌ల వద్ద దాడులు
- ప్రైవేటు సంస్థల్లోనూ మితిమీరుతున్న బౌన్సర్ల ఆగడాలు
- నియంత్రించాలని కోరుతున్న నగర వాసులు

బంజారాహిల్స్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): నగరంలో కొంత మంది బౌన్సర్‌ల ఆగడాలు శృతిమించుతున్నాయి. దాడులు, దౌర్జన్యాలకు దిగుతున్నారు. పోలీసులకు మించి అంతా తామే అన్నట్లు వ్యవహరిస్తూ శాంతిభద్రతల సమస్యకు కారణమవుతున్నారు. పబ్‌లలో అయితే వీరి హడావిడి అంతాఇంత కాదు. కొంతమంది బౌన్సర్లు పబ్‌లలో ఇబ్బందికరంగా వ్యవహరిస్తున్నారు. పబ్‌కు వచ్చే యువకులను చిన్న కారణాలకే చితకబాదుతున్నారు. నడి రోడ్డుమీద దాడులు చేస్తున్నారు. గతంలో జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 36లోని ప్రముఖ పబ్‌లో ఇలాంటి ఘటనే జరిగింది. మద్యం మత్తులో ఉన్న యువకుడు బాత్‌రూంలో టిష్యూ పేపర్‌లు కింద పడేసినందుకు బౌన్సర్‌లు దాడి చేశారు. 2016లోనూ ఇదే పబ్ బౌన్సర్‌లపై నాలుగు కేసులు నమోదయ్యాయి. అలాగే మరో మూడు పబ్‌లల్లోనూ బౌన్సర్‌లు ఇలానే వ్యవహరించారు. అయితే వీరి విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిన పోలీసులు నామమాత్రంగా కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దాడిచేస్తే బెయిలబుల్ కేసే అవుతుందని తెలుసుకున్న కొంత మంది బౌన్సర్‌లు ధిక్కార దోరణితో వ్యవహరిస్తున్నారు.

స్టేటస్ సింబల్‌గా బౌన్సర్లు..

దేహదారుఢ్యంపై ఆసక్తి ఉండి చదువుకునే వారికి గతంలో బౌన్సర్ వ్యవస్థ ఉపాధి అవకాశంగా ఉండేది. చదువుకునే యువకులను బౌన్సర్ రంగం ఆర్థికంగా ఆదుకునేది. అయితే కాలక్రమేణా బౌన్సర్‌లను నియమించుకోవడం స్టేటస్ సింబల్‌గా మారింది. చిన్న పాటి ఫంక్షన్ జరిగినా బౌన్సర్‌లను నియమించుకోవడం ఫ్యాషన్‌గా మారింది. శుభకార్యాల్లో పది మంది బౌన్సర్‌లకు ఇరవై నుంచి ముప్పై వేల వరకు ప్యాకేజీ ఇచ్చి నియమించుకుంటున్నారు. ఇక షోరూంల ప్రారంభోత్సవానికి తరలివచ్చే సినీతారల రక్షణ కోసం బౌన్సర్‌లను ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలో సినీ ప్రముఖుల రక్షణ పేరుతో సామాన్య ప్రజలపై దౌర్జన్యం చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. పలు పోలీసుస్టేషన్‌లలో కేసులు కూడా నమోదయ్యాయి. ముఖ్యంగా పబ్‌లకు వచ్చే వారితో అమర్యాదగా ప్రవర్తించడంతో పాటు అసభ్యంగా దూషించడం, దాడులు చేయడం వంటి ఘటనలు పెరిగిపోతున్నాయి.


జూబ్లీహిల్స్‌లో ఓ పబ్ వద్ద యువకులను చితక బాదుతున్న బౌన్సర్లు (ఫైల్)


రోడ్డుకు ఇరువైపులా పార్క్ చేసిన వాహనాలు

అక్రమ పార్కింగ్‌తో ఇబ్బందులు

అమీర్‌పేట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట బీజేఆర్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల ఎదుట గుర్తుతెలియని వ్యక్తులు ప్రతిరోజూ చెత్తాచెదరం వేస్తుండటంతో పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. దీంతో విద్యార్థులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పాటు రాత్రి వేళ రోడ్డుకు ఇరువైపులా వాహనాలను పార్కింగ్ చేస్తుండడంతో ఇక్కడ మందుబాబులు తిష్టవేస్తున్నారు. తాగిన మైకంలో వాహనాల అద్దాలను పగులగొట్టడంతో గాజు ముక్కలు రోడ్డుపై పడి ప్రకృతి చికిత్సాలయం వైపు వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని పలు మార్లు ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మాట్లాడుతున్న తెలంగాణ కమ్మ సంరక్షణ సమితి అధ్యక్షుడు జి.నందకిషోర్

కమ్మ సంక్షేమ నిధి ఏర్పాటు చేయండి

- సీఎంకు కమ్మ సంరక్షణ సమితి అధ్యక్షుడి విజ్ఞప్తి

పంజాగుట్ట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో కమ్మ సామాజిక వర్గం కృషి ఎంతగానో ఉందని తెలంగాణ కమ్మ సంరక్షణ సమితి అధ్యక్షుడు జి.నందకిషోర్ అన్నారు. సోమవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో తమ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కమ్మ సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని, ఆర్థికంగా వెనుకబడిన కమ్మ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో ఐదు శాతం కోటా, ఉపకారవేతనాలు ఇవ్వాలని కోరారు. వ్యాపారం చేసుకునే వారికి రుణాలు ఇవ్వాలని.. ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం భూమి కేటాయించి నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ సర్వేశ్వర్‌రెడ్డి

కబడ్డీలో సత్తా చాటిన గంగోత్రి విద్యార్థులు

బంజారాహిల్స్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): స్పోర్ట్స్ ఫర్ ఆల్(ఎస్ఎఫ్ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ చాంపియన్‌షిప్‌లో దర్గాలోని గంగోత్రి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. యూసుఫ్‌గూడ కోట్ల విజయ్ భాస్కర్‌రెడ్డి స్టేడియంలో 5 రోజుల పాటు జరిగిన టోర్నమెంట్‌లో అండర్ 17 విభాగంలో పాఠశాలకు చెందిన జట్టు మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ కన్నా నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ సర్వేశ్వర్ రెడ్డి అథ్లెటిక్స్, కబడ్డీ జట్టు విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక టోర్నమెంట్లలో పతకాలు సాధించడం ఆనందంగా ఉందని ఆయన సర్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ రమేష్ పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ పరిధిలోకి హైలమ్‌కాలనీ పోచమ్మ ఆలయం


రిజిస్ట్రేషన్ కాపీ అందజేస్తున్న సంధ్యారాణి

యూసుఫ్‌గూడ, అక్టోబరు 28 (ఆంధ్ర జ్యోతి): యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని వెంకటగిరి హైలమ్‌కాలనీలో ఉన్న విజయ దుర్గా పోచమ్మ ఆలయాన్ని దేవాదాయ శాఖలో రిజిస్టర్ చేశారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్ కాపీని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సంధ్యారాణి ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో బండి రాజేందర్, దల్లి లక్ష్మారెడ్డి, వై.సుధీర్, జి.ప్రభాకర్, బాలకిశోర్, రవికుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఇంజనీర్లది కీలక పాత్ర

- హైడ్రా కమిషనర్ రంగనాథ్

ఖైరతాబాద్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అఖిల భారత సర్వీసు అధికారిగా విధులు నిర్వహిస్తున్నా, తాను ఓ ఇంజనీర్ కావడంపై గర్వంగా ఉన్నదని హైడ్రా కమిషనర్ ఏవీ రంగానాథ్ అన్నారు. విశ్వేశ్వరయ్య భవన్‌లో జరిగిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధిలో ఇంజనీర్లది కీలక పాత్ర అని ఆయన అన్నారు. జేఎన్టీయూ మాజీ వీసీ డాక్టర్ డీఎన్ రెడ్డి, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ తెలంగాణ చైర్మన్ వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.


పతకాలు అందుకున్న రీజెన్సీ విద్యార్థులు

పాకశాస్త్ర పోటీల్లో రీజెన్సీ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

బంజారాహిల్స్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయిలో పాకశాస్త్ర నైపుణ్యంపై నిర్వహించిన పోటీల్లో బంజారాహిల్స్‌లోని రీజెన్సీ హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు. ఢిల్లీలో బనార్సిదాస్ చాందివాలా హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీ నిర్వహించిన పోటీల్లో 25 రాష్ట్రాలకు చెందిన హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో రీజెన్సీ కాలేజీ విద్యార్థులు నాలుగు బంగారు, నాలుగు వెండి పతకాలతో చాంపియన్‌గా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బంగారు పతకాలు సాధించిన వారిలో శివసాయి, జె.అరవింద్ జోడి, ఎన్.కార్తీక్, నందకుమార్, షఫీ ఉన్నారు. వీరితో పాటు మరికొందరు పతకాలు సాధించారు.

సీనియర్ సిటిజన్స్‌కు అండగా ఉంటా

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

సనత్‌నగర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్స్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన సనత్‌నగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ కమిటీ సభ్యులు సోమవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే తలసానిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఏర్పడిన ప్పటి నుంచి చేపడుతున్న కార్యక్రమాలకు సహకారం అందిస్తూ వచ్చానని, దీనిని కొనసాగిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ బాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్‌రెడ్డి, కౌన్సిల్ నూతన అధ్యక్షుడు దూబే, అధ్యక్షుడు అనంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణదేవ్ గౌడ్, కోశాధికారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


సనత్‌నగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

స్ట్రోక్ కేసులపై అవగాహన కల్పించాలి

- హెచ్‌సీఏహెచ్ సీఈఓ వివేక్ శ్రీవాస్తవ్

బేగంపేట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): స్ట్రోక్ కేసులపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హెచ్‌సీఏహెచ్ సీఈఓ వివేక్ శ్రీవాస్తవ్ అన్నారు. వరల్డ్ స్ట్రోక్ డేను పురస్కరించుకుని హెచ్‌సీఏహెచ్ సంస్థ ఉద్యోగులు వాక్‌థాన్, బైక్ ర్యాలీ నిర్వహించారు. సోమాజిగూడ నుంచి గచ్చిబౌలి వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్ట్రోక్ రావడానికి ప్రధానంగా రక్తపోటు, మధుమేహం, ధూమపానం కారణమన్నారు. ప్రజల జీవన శైలి కారణంతోనూ స్ట్రోక్ కేసులు పెరుగుతున్నాయన్నారు. తెలంగాణలో స్ట్రోక్ కేసులు పెరుగుతున్నందున పునరావాస కేంద్రాల అవసరం ఉందన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో స్ట్రోక్ బాధితులకు అవసరమైన వ్యాయామాలు చేయించడంతోపాటు వారి మానసిక ఉల్లాసానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీఓఓ డాక్టర్ గౌరవ్ తుక్రాల్, కార్పొరేటర్ సంగీతాయాదవ్ పాల్గొన్నారు.


రాజ్‌భవన్ రోడ్డులో హెచ్‌సీఏహెచ్‌లో బాధితులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సంగీతాయాదవ్, ఆస్పత్రి సిబ్బంది



యూసుఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, పులి రామ్, బడుగు సతీష్, కొండ శ్రీనివాస్, మోహన్, భాను, రామ్, సత్యనారాయణ తదితరులు.

యూసుఫ్‌గూడ, (ఆంధ్రజ్యోతి)

వ్యక్తి అదృశ్యం


పెద్దస్వామి

ఖైరతాబాద్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): వంటపని కోసం హైదరాబాద్ వచ్చిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఖైరతాబాద్ ఏఎస్ఐ శ్రీరాములు వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం అయ్యావారిపల్లికి చెందిన బండారి పెద్దస్వామి ఖైరతాబాద్ మారుతీనగర్‌లో ఉంటూ క్యాటరింగ్ చేస్తున్నాడు. ఆయన ఈ నెల 24న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అతడి బావ బాలరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

భర్తపై బ్లేడుతో దాడిచేసిన భార్య

అమీర్‌పేట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఫోన్‌లో గంటల తరబడి మాట్లాడుతున్న భార్యను హెచ్చరించిన భర్తపై ఆమె బ్లేడుతో దాడిచేసిన ఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బల్కంపేటకు చెందిన చెదల శివ(45), విజయ(38) భార్యాభర్తలు. వారికి ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు. అయితే ఇటీవల విజయ పరాయి వ్యక్తితో ఫోన్‌లో ఎక్కువగా మాట్లాడుతుండటంతో ఈ నెల 26 భర్త నిలదీశాడు. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకోగా అతడిపై బ్లేడుతో దాడి చేసింది. శివ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.


ఎర్రమంజిల్ కాలనీలోని దర్గాలో గ్యార్వీ షరీఫ్ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్థానిక కార్పొరేటర్ పి.వి జయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

\- పంజాగుట్ట, (ఆంధ్రజ్యోతి)


ఇంటర్నేషనల్ ఎల్డర్స్ డే సందర్భంగా ఆశ్రిత సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జెక్ కాలనీ సీనియర్ సిటిజన్ సొసైటీ నిర్వాహకులు జేవీఎటీ సాయిని, ఏఎస్‌సీఏ అధ్యక్షులు పాపారావు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

\- సనత్‌నగర్, (ఆంధ్రజ్యోతి)

కలుషిత మోమోస్

విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

బంజారాహిల్స్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కలుషిత మోమోస్ అమ్మకాలు జరిపిన నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వరనగర్‌కాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, బీఆర్ఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శ్రీనగర్‌కాలనీ తన్వీర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం కార్పొరేటర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కలుషిత మోమోస్ తిని మహిళ మృతిచెందడం, పదుల సంఖ్యలో అస్వస్థతకు గురికావడం బాధాకరమన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబాలకు తాము అండగా ఉంటామని ఆమె భరోసా కల్పించారు.


ఆస్పత్రిలో బాధితులను పరామర్శిస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి దంపతులు

వీడియోను లైక్ చేస్తే డబ్బులంటూ..

- రూ.2.20 లక్షలు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): వీడియోలు చూసి లైక్ చేస్తే డబ్బులు ఇస్తామని నిరుద్యోగిని నమ్మించిన సైబర్ నేరగాళ్లు రూ.2.20 లక్షలు కాజేశారు. నగరానికి చెందిన నిరుద్యోగ యువకుడు (31) ఉద్యోగాన్వేషణలో ఉండగా ఇన్‌స్టాగ్రామ్‌లో పార్ట్‌టైం/ఫుల్‌టైం జాబ్ ఆఫర్ చూశాడు. అందులో ఉన్న నంబర్‌కు కాల్ చేయగా జాబ్ కన్సల్టెంట్‌నని పరిచయం చేసుకున్న సైబర్ నేరగాడు.. ఇంట్లో కూర్చొని వీడియోలు చేసి డబ్బు సంపాదించవచ్చని చెప్పాడు. అందుకోసం ఓ అతడిని ఓ టెలిగ్రాం గ్రూపులో చేర్చాడు. అనంతరం నేరగాళ్లు పంపిన 3 వీడియోలను లైక్ చేసి దానికి సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను వారికి పంపించాడు. దీంతో బ్యాంకు ఖాతా వివరాలు తీసుకుని ఒక్కో వీడియోకు రూ.50 చొప్పున రూ.150 జమ చేశారు. అనంతరం వీఐపీ గ్రూపులో చేరితే 30 శాతం ఎక్కువ సంపాదించవచ్చని చెప్పడంతో ఫోన్‌కు పంపిన లింక్ ద్వారా ఓ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నాడు. సైబర్ నేరగాళ్ల సలహా మేరకు స్టాక్‌లు కొనుగోళ్లు, విక్రయాలు చేశాడు. ఇలా పలుదఫాలుగా రూ.2.20 లక్షలు వసూలు చేశారు. అయితే యాప్ వాలెట్‌లోని డబ్బులు విత్‌డ్రా కాకపోడంతో బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



బీజేపీ యువమోర్చా నాయకుడు శశాంక్ ఆర్య జయంతి సందర్భంగా సనత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, యువనాయకులు మర్రి పురూరవరెడ్డి, ఆకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

\- సనత్‌నగర్, ఆంధ్రజ్యోతి

కబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవు

- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్
- వెంగళరావునగర్‌లో 9,800 గజాల స్థలం పరిశీలన

పంజాగుట్ట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ పరిధిలో నాలాలు, పార్కులు, కుంటలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. వెంగళరావునగర్ కాలనీ ప్రధాన రహదారిలోని రామాంజనేయ దేవస్థానం పక్కనే ఉన్న సుమారు 9800 గజాల స్థలం కబ్జాకు గురైందని స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో సోమవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. తమ వద్ద ఉన్న పత్రాలను తీసుకుని వస్తే విచారించి ఆ స్థలం పార్కుకోసం కేటాయించారా, ప్రభుత్వ స్థలమా, ప్రైవేటు వ్యక్తులదా అనేది నిర్ధారిస్తామని రంగనాథ్ అన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఏఈ సుజీత్ స్థలాన్ని పరిశీలించి పలువురి వద్ద పత్రాలను సేకరించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.


వెంగళరావునగర్ కాలనీలో స్థలానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకుంటున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

మూసీ సుందరీకరణకు జేఏసీ ఏర్పాటు చేయండి


ప్లకార్డులు ప్రదర్శిస్తున్న బాధితులు, ఆప్ నాయకులు

- ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

పంజాగుట్ట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మూసీ బాధితులకు శాశ్వత పునరావాసం కల్పించిన తర్వాతనే వారిని వేరే ప్రాంతాలకు తరలించాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణకు అన్ని పార్టీలతో జేఏసీ ఏర్పాటు చేయాలని, డీపీఆర్ ప్రాజెక్ట్ రిపోర్టును విడుదల చేయాలన్నారు. ఆప్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మూసీబాధితుల సమావేశం సోమవారం జరిగింది. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదనీ, ఇళ్లను అన్యాయంగా కూలిస్తే ఊరుకోబోమన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు పునరావాసం కల్పించకుండా వారిని రోడ్డున పడేయడం దారుణమన్నారు. సమావేశంలో మూసి బాధితుల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ అప్సా సలాం, వైస్ చైర్మన్ సుధారాణి, ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు బుర్ర రాములు గౌడ్, మహిళా వింగ్ అధ్యక్షురాలు హేమ జిల్లోజు, డాక్టర్స్ వింగ్ అధ్యక్షురాలు లక్ష్య నాయుడు, దివ్యంగా కమిటీ అధ్యక్షుడు రమేష్ దర్శనం, అధికార ప్రతినిధులు జావీద్ షరీఫ్, ఖాలీం బాబా, నేతలు ఠాకూర్ రాకేష్ సింగ్, ఎండీ సోహైల్ పాల్గొన్నారు.

నేడు అడ్డగుట్టలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

అడ్డగుట్ట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : అడ్డగుట్ట డివిజన్‌లోని సి, డి సెక్షన్ కమ్యూనిటీహాలులో మహిళల కోసం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధి నర్సింగ్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగే వైద్య శిబిరంలో ప్రభుత్వ ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులు, గర్భాశయ రొమ్ము, క్యాన్సర్ వివిధ రుగ్మతలతో బాధపడుతున్న మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



శ్మశానవాటికలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

శ్మశానవాటికలో వ్యర్థాల తొలగింపు

పద్మారావునగర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని పలు శ్మశానవాటికలలో జీహెచ్ఎంసీ సిబ్బంది పారిశుధ్య పనులను చేపట్టారు. దీపావళి, ఆల్ సోల్స్‌డేలను పురస్కరించుకొని క్రైస్తవ, హిందూ శ్మశానవాటికలలో పారిశుధ్యం, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులకు ఆదేశాలు జారీచేయడంతో, సోమవారం సిబ్బంది పనులను చేపట్టారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు కుర్మ లక్ష్మీపతి, నర్సింగ్, రమేశ్, లక్ష్మణ్ పనులను పరిశీలించారు.



అడ్డగుట్ట డివిజన్ శాంతినగర్‌లో రోడ్డు పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నేతలు

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

అడ్డగుట్ట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : అడ్డగుట్ట డివిజన్‌లోని శాంతినగర్ బస్తీలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నేతలు శివకుమార్‌తో పాటు పలువురు నేతలు పరిశీలించారు. ఈ బస్తీలో చాలా కాలంగా అభివృద్ధి జరుగకపోవడంతో సికింద్రాబాద్ నియోజక వర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లిన కొద్ది గంటల్లోనే బస్తీలో జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులను ప్రారంభించారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యల్ని ఆదం ద్వారా పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామని చెప్పారు.



డీఈ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న అసోసియేషన్ ప్రతినిధులు

ప్రసాద్ సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోవాలి

సికింద్రాబాద్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): లాల్‌బజార్‌లో పనిచేస్తున్న లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం జేబీఎస్ సమీపంలోని కంటోన్మెంట్ డీఈ కార్యాలయాన్ని విద్యుత్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ముట్టడించారు. ఇటీవల సాధారణ బదిలీలు జరిగిన సందర్భంగా లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌తో కొందరు ఉద్యోగులు గొడవ పడి గాయాలపాలై ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేశారని వారు ఆరోపించారు. అధికారులు నిజానిజాలు తెలుసుకోకుండా, కొందరి ఒత్తిళ్లకు తలొగ్గి ప్రసాద్‌ను సస్పెండ్ చేశారని వారు విమర్శించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకువెళతామని తెలిపారు. రాష్ట్ర విద్యుత్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.బీచుపల్లి, నాయకులు మేడి రమేష్, కృష్ణ, నర్సింగ్‌రావు, చంద్రయ్య, రవీందర్ పాల్గొన్నారు.

భర్తపై బ్లేడుతో దాడిచేసిన భార్య

అమీర్‌పేట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఫోన్‌లో గంటల తరబడి మాట్లాడుతున్న భార్యను హెచ్చరించిన భర్తపై ఆమె బ్లేడుతో దాడిచేసిన ఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బల్కంపేటకు చెందిన చెదల శివ(45), విజయ(38) భార్యాభర్తలు. వారికి ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు. అయితే ఇటీవల విజయ పరాయి వ్యక్తితో ఫోన్‌లో ఎక్కువగా మాట్లాడుతుండటంతో ఈ నెల 26 భర్త నిలదీశాడు. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకోగా అతడిపై బ్లేడుతో దాడి చేసింది. శివ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

క్యారమ్స్ విజేతలు ఆదిత్య, నాగజ్యోతి

హైదరాబాద్: సీబీఆర్ ప్రసాద్ తెలంగాణ రాష్ట్రస్థాయి సీనియర్ ఓపెన్ ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్‌లో సింగిల్స్ విజేతలుగా ఆదిత్య, నాగజ్యోతి నిలిచారు. సీబీఆర్ ఇండోర్ స్పోర్ట్స్ హాల్‌లో సోమవారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో ఆదిత్య 13-22, 25-11, 25-6తో సూర్యప్రకాశ్‌ను ఓడించి టైటిల్ నెగ్గాడు. నరేశ్‌కు మూడోస్థానం దక్కింది.మహిళల సింగిల్స్ టైటిల్ పోరులో నాగజ్యోతి 18-12, 20-25, 20-11తో జయశ్రీని ఓడించింది.

బిందె నీళ్లూ రాకపాయె

తాగునీటి సమస్యపై నేతలకు విన్నవించినా దక్కని ఫలితం

రోజు విడిచి రోజు నీళ్లు వస్తున్నా.. లోప్రెషర్‌తో సరఫరా

అవస్థలు పడుతున్న అడ్డగుట్ట డి సెక్షన్ బస్తీవాసులు



అడ్డగుట్టలో నీళ్లు రాని డి సెక్షన్ బస్తీ

అడ్డగుట్ట , అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ నియోజక వర్గంలోని అడ్డగుట్ట వాసులు తాగునీటికోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అడ్డగుట్ట డి సెక్షన్ సీపీఐ కార్యాలయం పక్క నుంచి ఎత్తైన ప్రాంతంలోని ఇంటి నెంబరు 10-4-డి/148 నుంచి వరుసగా ఉన్న దాదాపు 50 ఇండ్లకు సరిగ్గా నీటి సరఫరా లేదు. ఏడాది నుంచి లోప్రెషర్‌తో నీటి సరఫరా కావడంతో తాగేందుకు నీళ్లు కరువై ఇబ్బందులు పడుతున్నారు. రోజు విడిచి రోజు నలభై నిమిషాల పాటు తాగు నీరు సరఫరా అవుతున్నా.. కేవలం ఐదు నిమిషాలు మాత్రమే అది కూడా లోప్రెషర్‌తో నీళ్లు రావడంతో బయటి నుంచి నీళ్ల క్యాన్‌లు కొనుగోలు చేయాల్సి వస్తోంది. గత ఏడాది నుంచి ఇక్కడ తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి దృష్టికి తీసుకొచ్చినా ఫలితం లేకపోయింది. ఈ ప్రాంతంలో దాదాపు 30 ఏళ్ల క్రితం వేసిన సీవరేజ్ పైప్‌లైన్ కారణంగా ఇక్కడ ఎవరికి నీళ్లు రావడంలేదు. కార్పొరేటర్ నిధులతో చిన్న పైప్‌లైన్ తొలగించి పెద్ద పైప్‌లైన్ వేసి నీటి సమస్య తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో ఎమ్మెల్యే పద్మారావు ఒక సారి కూడా తమ బస్తీకి రాలేదని, ఇక పోతే కార్పొరేటర్ అడ్డగుట్ట ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఓట్ల కోసం వచ్చిన కార్పొరేటర్ మళ్లీ మూడేళ్లలో ఇంత వరకు రాలేదని స్థానికులు వాపోయారు.

ఫిర్యాదులను పట్టించుకోలేదు



గత ఏడాది నుంచి ఈ ప్రాంతంలో తాగునీటి సరఫరా లేదు. సింటెక్స్ ట్యాంకులు లేవు. రోజు విడిచి రోజు నీళ్లు సరిగ్గా రావు. ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కావడంలేదు. రెండు మూడు సార్లు మారేడుపల్లిలో ఉన్న జలమండలి కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే ఇంతవరకు పట్టించుకోలేదు. నీళ్లు బయటికొంటున్నాం.

\- రాజమణి

ఏడాదిన్నర నుంచి సరిగ్గా నీళ్లు రావడం లేదు



కార్యాలయం పక్క నుంచి ఎత్తైన ప్రాంతంలో దాదాపు వంద ఇండ్లు ఉంటాయి. ఏడాదిన్నర నుంచి సరిగ్గా నీళ్లు రాలేదు. పైప్‌లైన్ మార్చాలని పదే పదే కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లాం. ఎమ్మెల్యే పద్మారావు దృష్టికి ఏడాది క్రితమే తీసుకొచ్చినా పట్టించుకోలేదు.

శ్రీనివాస్ - అడ్డగుట్ట డి సెక్షన్

రెండు బిందెల నీళ్లు కూడా..



రోజు విడిచిరోజు లోప్రెషర్‌తో నీటి సరఫరా అవుతోంది. అయినా కనీసం రెండు బిందెల నీళ్లు కూడా రావడంలేదు. సమయానికి నీళ్లు రాకపోవడంతో పనికి పోలేక నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నాం. ఈ ప్రాంతంలో నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి.

\- విశ్వనాథం - అడ్డగుట్ట డి సెక్షన్

ప్రయాణికులతో మర్యాదగా మెలగండి : ఏసీపీ



ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న ఏసీపీ శంకర్ రాజు

రెజిమెంటల్‌బజార్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో నడుచుకుంటూ వారి గమ్యస్థానాలకు చేర్చాలని నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏసీపీ శంకర్‌రాజు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు ఆటోల వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, నెంబర్ ప్లేట్ సరిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విధిగా యూనిఫామ్ ధరించాలని తెలిపారు. అధిక చార్జీలు వసూలు చేయరాదని, ఇతర జిల్లాలకు చెందిన ఆటోలు నగరంలో నడపడానికి అనుమతి లేదని తెలిపారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ట్రాఫిక్ ఎస్సై సతీష్, ఏఎస్ఐ జాన్‌బాబు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

అంతర్జాతీయ డ్రాగన్ బోట్ చాంపియన్‌షిప్‌కు హైదరాబాద్ విద్యార్థులు



బోయిన్‌పల్లి గిరిజన పాఠశాల విద్యార్థులతో పాఠశాల సిబ్బంది, తోటి విద్యార్థులు

బోయిన్‌పల్లి, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ డ్రాగన్ బోట్ చాంపియన్ షిప్ పోటీలకు తెలంగాణ గిరిజన సంక్షేమ పాఠశాల వాటర్ స్పోర్ట్స్ అకాడమి విద్యార్థులు ఎంపికయ్యారు. బోయిన్‌పల్లిలోని బాపూజీనగర్ గిరిజన సంక్షేమశాఖకు సంబంధించి హైదరాబాద్ విద్యార్థులు ఎంపికయినట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆర్.కోటాజి తెలిపారు.

ఈ క్రమం లో పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నీలిమతో కలిసి కోటాజి విద్యార్థులను అభినందించారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వీరికి రూ.11 లక్షల నిధులను విడుదల చేసినట్లు వెల్లడించారు. ఫిలిప్పైన్స్ దేశంలో ఈ నెల 30 నుంచి నవంబర్ 4 వరకు అంతర్జాతీయ జూనియర్ డ్రాగన్ బోట్ చాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భూపాల్‌లో జరిగిన జాతీయ క్రీడలలో రాణించిన కుమారి స్రవంతిబాయి, మాస్టర్ సంజయ్ నాయక్, మాస్టర్ ప్రభాకర్ ఈ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల నుండి ఫిలిప్పైన్స్ దేశానికి బయలుదేరి వెళ్లనున్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కోచ్ భూపాల్ భూపాల్, సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన ఎస్సార్ నగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ కమిటీ

సీనియర్ సిటిజన్స్‌కు అన్ని విధాలా అండగా ఉంటా

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడుపల్లి, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : సీనియర్ సిటిజన్స్‌కు అన్ని విధాలా అండగా ఉంటానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన ఎస్సార్ నగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ కమిటీ సభ్యులు సోమవారం వెస్ట్ మారేడుపల్లిలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే తలసానిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మీబాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, బీఆర్ఎస్ నాయకులు కొలన్ బాల్ రెడ్డి, కౌన్సిల్ నూతన అధ్యక్షుడు బిపి దూబే, ఉపాధ్యక్షుడు అనంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణదేవ్ గౌడ్, కోశాధికారి యాదగిరి జాయింట్ సెక్రటరీ శంకర్, మాజీ అధ్యక్షులు పార్థసారధి, మాణిక్ రావు పాటిల్, కృష్ణారెడ్డి, బాల్ రాజ్ యాదవ్, ఆర్‌సీ కుమార్, సుందర్ నాయి, అరవింద్ గౌడ్, మాణిక్ రావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

● తపస్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి



మారేడుపల్లి తహసీల్దార్ భీమయ్యగౌడ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న తపస్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ప్రతినిధులు

అడ్డగుట్ట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలంటూ, డీఏ, పీఆర్సీలను వెంటనే ప్రకటించాలని కోరుతూ సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ప్రతినిధులు పవన్‌రాజు, అనురాధ సోమమవారం మారేడుపల్లి తహసీల్దార్ భీమయ్య గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ఇప్పటి వరకు చెల్లించలేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఉద్యోగుల వారి ఖాతాలకు చెల్లించాల్సిన జీపీఎఫ్ మెడికల్ బిల్లులు, సరెండర్, జీతాలకు సంబంధించిన బిల్లులు ఈ కుబేర్ ద్వారా రావాల్సిన అనేక పెండింగ్ బిల్లులు పేరుకుపోతున్నాయన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో డీఏ పీఆర్సీలను ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఇంత వరకు ఐదు డీఏలకు ఒక డీఏ మాత్రమే చెల్లించారన్నారు.

తెలంగాణ బిషప్ కౌన్సిల్ నూతన కమిటీ

తార్నాక, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర బిషప్ కౌన్సిల్ నూతన పాలకవర్గాన్ని బిషప్ కౌన్సిల్ సభ్యులు సోమవారం ఎన్నుకున్నారు. తార్నాకలోని ఐనోస్ చర్చిలో సమావేశమైన కౌన్సిల్ సభ్యులు 250 మంది సభ్యులతో నూతన రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు.

తెలంగాణ బిషప్ కౌన్సిల్ అధ్యక్షుడిగా బిషప్ ధనరాజ్ కోట, ఉపాధ్యక్షుడుగా బిషప్ శామ్యూల్ జాన్, జనరల్ సెక్రటరీగా బిషప్ భాస్కర్ ముల్కల, జాయింట్ సెక్రటరీగా జి.ఫిలిఫ్, ట్రెజరర్‌గా పి.సాలమన్, తెలంగాణ బిషప్ కౌన్సిల్ మోడరేటర్‌గా బిషప్ విల్సన్ సింగ్ ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని ఇండిపెండెన్స్ చర్చిలకు చెందిన క్రైస్తవులు సంక్షేమం, చర్చిల భద్రత, పాస్టర్లకు, బిషప్స్‌కు ప్రభుత్వ పరంగా అధికారికంగా గుర్తింపునకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికయిన బిషప్ కౌన్సిల్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న క్రైస్తవుల సమస్యల పరిష్కారానికై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తామని తెలిపారు.




సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు కట్టెల శ్రీనివాస్‌యాదవ్

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

సికింద్రాబాద్, రాంగోపాల్‌పేట్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): నమ్మి ఓటేసి, గెలిపించిన ప్రజలకు సేవ చేయవలసిన బీఆర్ఎస్ శాసనసభ్యులు తాగుబోతులను కాపాడేందుకు ఉన్నామంటూ నిరూపించుకుంటున్నారని కాంగ్రెస్‌పార్టీ నాయకుడు కట్టెల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి చెందాలంటే యాదవుల సహకారం ఉండాలని ఆదివారం నిర్వహించిన యాదవ సమ్మేళనంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో సోమవారం పీజీ రోడ్డులోని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం చిత్రపటానికి యాదవ సేన, కాంగ్రెస్ నాయకులతో కలిసి కట్టెల క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎమ్మెల్యే అంటే ఆ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేసీఆర్, కేటీఆర్‌ల కుటుంబాలను కాపాడడానికి పనిచేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీకి ఓ చరిత్ర ఉందని, రాష్ట్రాలను నడిపిన అనుభవ ముందన్నారు. ప్రతి ఒక్కదాన్ని రాజకీయం చేస్తామంటే ఊరుకునేది లేదని, ఇంట్లోనుంచి బయటకు వెళ్లనీయకుండా చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ గౌస్, యాదవ సేన రాష్ట్ర అధ్యక్షులు నీలం శ్రీనివాస్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ పెండెం శ్రీనివాస యాదవ్, వైస్ చైర్మన్ మెరుగు శ్రీనివాస యాదవ్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు డేగల శ్రీనివాస యాదవ్, రాష్ట్ర లీగల్ అడ్వైజర్ శ్రీనివాస యాదవ్, నగర అధ్యక్షులు బోయిన కిషన్ యాదవ్ పాల్గొన్నారు.

స్ట్రోక్ కేసులపై అవగాహన కల్పించాలి: వివేక్ శ్రీవాస్తవ్



రాజ్‌భవన్ రోడ్డులో హెచ్‌సీఏహెచ్‌లో బాధితులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సంగీతాయాదవ్, ఆస్పత్రి సిబ్బంది

బేగంపేట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): స్ట్రోక్ కేసులపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హెచ్‌సీఏహెచ్ సీఈఓ వివేక్ శ్రీవాస్తవ్ అన్నారు. వరల్డ్ స్ట్రోక్ డేను పురస్కరించుకుని హెచ్‌సీఏహెచ్ సంస్థ ఉద్యోగులు వాక్‌థాన్, బైక్ ర్యాలీ నిర్వహించారు. సోమాజిగూడ నుంచి గచ్చిబౌలి వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్ట్రోక్ రావడానికి ప్రధానంగా రక్తపోటు, మధుమేహం, ధూమపానం కారణమన్నారు. ప్రజల జీవన శైలి కారణంతోనూ స్ట్రోక్ కేసులు పెరుగుతున్నాయన్నారు. తెలంగాణలో స్ట్రోక్ కేసులు పెరుగుతున్నందున పునరావాస కేంద్రాల అవసరం ఉందన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో స్ట్రోక్ బాధితులకు అవసరమైన వ్యాయామాలు చేయించడంతో పాటు వారి మానసిక ఉల్లాసానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఓఓ డాక్టర్ గౌరవ్ తుక్రాల్, కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వీడియోను లైక్ చేస్తే డబ్బులంటూ..

● రూ.2.20 లక్షలు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): వీడియోలు చూసి లైక్ చేస్తే డబ్బులు ఇస్తామని నిరుద్యోగిని నమ్మించిన సైబర్ నేరగాళ్లు రూ.2.20 లక్షలు కాజేశారు. నగరానికి చెందిన నిరుద్యోగ యువకుడు (31) ఉద్యోగాన్వేషణలో ఉండగా ఇన్‌స్టాగ్రామ్‌లో పార్ట్‌టైం/ఫుల్ టైం జాబ్ ఆఫర్ చూశాడు. అందులో ఉన్న నంబర్‌కు కాల్ చేయగా జాబ్ కన్సల్టెంట్‌నని పరిచయం చేసుకున్న సైబర్ నేరగాడు.. ఇంట్లో కూర్చొని వీడియోలు చేసి డబ్బు సంపాదించవచ్చని చెప్పాడు. అందుకోసం ఓ అతడిని ఓ టెలిగ్రాం గ్రూపులో చేర్చాడు. అనంతరం నేరగాళ్లు పంపిన 3 వీడియోలను లైక్ చేసి దానికి సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను వారికి పంపించాడు. దీంతో బ్యాంకు ఖాతా వివరాలు తీసుకుని ఒక్కో వీడియోకు రూ.50 చొప్పున రూ.150 జమచేశారు. అనంతరం వీఐపీ గ్రూపులో చేరితే 30 శాతం ఎక్కువ సంపాదించవచ్చని చెప్పడంతో ఫోన్‌కు పంపిన లింక్ ద్వారా ఓ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నాడు.

సైబర్ నేరగాళ్ల సలహా మేరకు స్టాక్‌లు కొనుగోళ్లు, విక్రయాలు చేశాడు. ఇలా పలుదఫాలుగా రూ.2.20 లక్షలు వసూలు చేశారు. అయితే యాప్ వాలెట్‌లోని డబ్బులు విత్‌డ్రా కాకపోడంతో బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



ఇంటర్నేషనల్ ఎల్డర్స్ డే సందర్భంగా అశ్విత సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో వేడుకల్లో పాల్గొన్న జెక్ కాలనీ సీనియర్ సిటిజన్ సొసైటీ నిర్వాహకులు జేఎస్‌టీ సాయిని, ఏఎస్‌సీఏ అధ్యక్షులు పాపారావు, హరిప్రసాద్ - సనత్‌నగర్, (ఆంధ్రజ్యోతి)



యువమోర్చా నాయకుడు శశాంక్ ఆర్య జయంతి సందర్భంగా సనత్‌నగర్‌లో పూజ, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, యువనాయకులు మర్రి పురూరవరెడ్డి, ఆకుల మహేష్ తదితరులు - సనత్‌నగర్ (ఆంధ్రజ్యోతి)